విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్తాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల సోమవారం 31 మార్చి 2025 పేజీలు : 4 వెల : 2.00


## రవీంద్రభారతిలో పంచాంగ శ్రవణంలో పాల్గొన్నముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రముఖ సిద్దాంతి బాచంపల్లి సంతోష్‌కుమార్ శాస్త్రి పంచాంగ శ్రవణం చదివి వినిపించారు. ఆదివారం నాడు తెలంగాణలో సుక్క.. ముక్క ముట్టుకోకపోతే బ్రహ్మాండంగా ఉండబోతుందని సిద్దాంతి చెప్పుకొచ్చారు. రాష్ట్రం బాగుంటుందని, భగవంతుడు అనుగ్రహిస్తారని శాస్త్రం చెబుతోందని అన్నారు. రాజు చక్కగా పరిపాలన చేయాలంటే ఆదివారం నియమం పాలకులు, ప్రజలు పాటించాలని తెలిపారు. ఈ క్రమంలోనే సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సహా కార్యక్రమంలో హాజరైన వారందరూ నవ్వారు. కాగా, ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. అదేవిధంగా రాష్ట్రంలో పాడి పంటలు సమృద్ధిగా పండుతాయని సిద్దాంతి బాచంపల్లి సంతోష్‌కుమార్ శాస్త్రి చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ సంవత్సరం ప్రజలు మెచ్చే విధంగా పాలన చేస్తారని, తెలంగాణలో వర్షాలకు ఇబ్బంది లేదని, పంటలు అద్భుతంగా పండుతాయని అన్నారు. ఎర్ర రేగడి భూములు, ఎర్రటి ధాన్యాలు మంచి ఫలితాలు ఇస్తాయని, శాంతి భద్రతల విషయంలో నిరంతరం పోలీసులు జాగృతంగా ఉండి పనిచేస్తారని సంతోష్‌కుమార్ శాస్త్రి పంచాంగ శ్రవణంలో పేర్కొన్నారు. తుపాన్లు, భూకంపాలు సైతం అప్పుడప్పుడు వచ్చే ప్రమాదం ఉందన్నారు. ఆర్థిక భారం ఎక్కువగానే ఉంటుందని, ప్రజలకు డబ్బు బాగానే సిద్ధిస్తుందని స్పష్టం చేశారు. ఈ ఏడాది ప్రజలు అత్యంత సంతోషంగా ఉంటారని, రాష్ట్రానికి రావాల్సిన డబ్బు రాకపోవడంతో కొంత ఇబ్బంది ఉంటుందన్నారు. పొరుగు రాష్ట్రాలతో నీటి విషయంలో ఇబ్బందులు వస్తాయని, వాటిని ముఖ్యమంత్రి అధిగమిస్తారని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది విద్యా వ్యవస్థకు అధిక ప్రాధాన్యం ఇస్తుందని చెప్పుకొచ్చారు. విద్య, వైద్యంపై ఎక్కువగా ప్రభుత్వం దృష్టి పెడుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతుందని, అనుకోని ఇబ్బందుల వల్ల అన్ని కార్యక్రమాలు మంచి ఫలితాలు ఇవ్వకపోవచ్చని అన్నారు. విదేశీ పెట్టుబడులు ఎక్కువగా తెచ్చే ప్రయత్నం చేస్తారని, రాష్ట్ర ఆదాయం బయటకు పోకుండా కాపాడే ప్రయత్నం చేస్తారని అన్నారు. ఈ ఏడాది వర్షం బాగా పడుతుందని అన్నారు. కానీ పంటలు కాపాడుకోవాలని పంచాంగ శ్రవణంలో వెల్లడించారు. తెలంగాణలో రియల్ ఎస్టేట్ రంగం ఈ సంవత్సరం పరుగులు పెడుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం మిథున రాశి, పునర్వసు నక్షత్రంలో ఆవిర్భవించిందని, పాలకుల మధ్య పోటీతత్వం పెరుగుతుందన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, పాలకులు పోటీపడి పరుగులు పెట్టి పాలన సాగిస్తారని తెలిపారు.

## 22వ వార్డు మసీదులో ఇఫ్తార్ విందు..



**జమ్మికుంట, మార్చి 30( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 22వ వార్డు మసీదులో టిఆర్ఎస్ పార్టీ 22 వ వార్డు అధ్యక్షులు మంద రాజేష్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇస్తారు విందు ఏర్పాటు చేశారు. వార్డ్ ముస్లిం సభ్యులకు పండ్లు పంపిణీ చేశారు. రంజాన్ ఒక పవిత్ర పండుగ ప్రతి ఒక్కరిని అల్లా దీవించాలని అల్లా ఆశీస్సులతో ప్రతి ఒక్కరు శుక సంతోషంతో ఉండాలని కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో మసీదు అధ్యక్షులు ఎండి జాకీర్, మత గురువు, కమిటీ సభ్యులు, టిఆర్ఎస్ పార్టీ వార్డ్ అధ్యక్షులు ఎండి సల్మాన్, వీరన్న, గూట్ల మల్లికార్జున్, ఎండి సలీం ,ఎర్ర సతీష్, ముస్లిం యువకులు తదితరులు సంఖ్యలో పాల్గొన్నారు.

## హనుమకొండ జిల్లాలో

### చనిపోయిన ఎంప్లాయ్ పేరిట 12 ఏండ్లుగా పింఛన్




హన్మకొండ జిల్లాలో ఒకే పేరు కలిగిన బంధు వైన మతిస్థిమితం లేని వృద్ధుడి పేరిట కాజేస్తున్న ఘటన, చనిపోయిన రిటైర్డ్ ఉద్యోగి పింఛన్ 12 ఏండ్లుగా హనుమకొండ జిల్లాలో కలకలం రేపింది. పోలీసులు తెలిపిన ప్రకారం హసన్‌పర్తి మండల కేంద్రానికి చెందిన వేల్పుల రాములు పంచాయతీ రాజ్ శాఖలో ఉద్యోగం చేసి రిటైర్డ్ అయ్యాడు. అతను సర్వీస్ పింఛన్ పొందుతూ 2012లో చనిపోయాడు. కానీ కుటుంబ సభ్యులు రాములు చనిపోయిన విషయాన్ని బ్యాంకు అధికారుల వద్ద దాచిపెట్టారు. పేరు, తండ్రి పేరు ఒకేలా ఉన్న రక్త సంబంధీకుడైన వేల్పుల రాములుకు మతి స్థిమితం లేకపోగా ఆయనను చూపిస్తూ పింఛన్ తీసుకుంటున్నారు. ఇద్దరూ ప్రభుత్వ ఉద్యోగులైన కొడుకులు తమ తండ్రి బతికే ఉన్నట్టుగా ప్రతి ఏడాది బ్యాంకులో లైఫ్ సర్టిఫికెట్ కూడా అందజేస్తున్నారు. కాగా వేల్పుల రాములుకు ఆసరా పింఛన్ వస్తుండగా గతేడాది మే నెల నుంచి ఆగిపోయింది. దీంతో కుటుంబ సభ్యులు పింఛన్ రావడం లేదని ఆఫీసర్లకు వినతిపత్రం అందించగా.. సర్వీస్ పెన్షన్ వస్తున్నందున, ఆసరా పింఛన్ నిలిపివేశామని తెలిపారు. దీంతో మతిస్థిమితం లేని వేల్పుల రాములు మనుమడు కార్తీక్ అనుమానించి ఆరా తీశాడు. చనిపోయిన రిటైర్డ్ఉద్యోగి పింఛన్ ను తన తాత పేరిట కాజేస్తున్నట్లు గుర్తించి శుక్రవారం హసన్‌పర్తి పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. హనుమకొండ ఎస్ బీఐ అధికారులకు సమాచారం అందించగా సర్వీస్ పింఛన్ , బ్యాంక్ అకౌంట్ స్టేట్ మెంట్స్ సేకరిస్తున్నారు. ఏండ్లుగా రూ.లక్షల్లో పింఛన్ డబ్బులు కాజేసినట్టు తెలుస్తుండగా, పూర్తి వివరాలతో నిర్ధారణకు వచ్చాక నిందితులపై చర్యలు తీసుకుంటామని పోలీసులు చెప్పారు.

## సన్నబియ్యం పథకం ప్రారంభం

### కొత్తగా 10 లక్షల రేషన్‌కార్డులు జారీ!




తెలంగాణవ్యాప్తంగా రేషన్కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీ చేసే కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. సూర్యాపేట జిల్లా హుజూర్నగర్లో ఏర్పాటు చేసిన సభలో వీళ్లు పాల్గొన్నారు. అయితే రాష్ట్రంలో ఏప్రిల్ నుంచి సన్నబియ్యం పంపిణీ ప్రారంభవుతుందని సీఎస్ శాంతి కుమారి తెలిపారు. అలాగే దాదాపు 10 లక్షల కొత్త రేషన్కార్డులు జారీ కానున్నాయని పేర్కొన్నారు. సన్నబియ్యం పంపిణీ వల్ల రాష్ట్ర ప్రభుత్వంపై అదనపు భారం పడుతుందని తెలిపారు. ఇదిలాఉండగా హైదరాబాద్లోని రవీంద్ర భారతిలో నిర్వహించిన ఉగాది వేడుకల్లో కూడా సీఎం రేవంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు కీలక విషయాలు పంచుకున్నారు. రాష్ట్రంలో మూసీ ప్రక్షాళన, ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి యత్నిస్తున్నామని సీఎం రేవంత్ అన్నారు. ఫ్యూచర్ సిటీ వల్ల లక్షలాది మందికి ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు. ఫ్యూచర్ సిటీ అనేది కేవలం ప్రజలు నివసించే నగరం కాదు.. పెట్టుబడుల నగరమని అన్నారు. లక్షలాది మందికి ఉపాధి అందించేలా దీని నిర్మాణం జరుగుతుందని పేర్కొన్నారు. ధనవంతుల లాగే పేదవారు సన్నబియ్యం తినాలని కోరుతున్నారన్నారు. 2024లో 1.56 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తిని సాధించినట్లు తెలిపారు. దేశంలో ఎక్కువగా వరి పండించిన రాష్ట్రంగా తెలంగాణ ఉందని.. ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఇంత భారీగా వరి ఉత్పత్తి జరగలేదని తెలిపారు. సన్న బియ్యం పండిస్తే బోనస్ కూడా అందిస్తున్నామని స్పష్టం చేశారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## మరో దేశంలో భారీ భూకంపం..సునామీ అలెర్ట్ జారీ!



టొంగా సమీపంలో మరోసారి ప్రకృతి అలజడి మోగించింది. 7.1 తీవ్రతతో ఉదయం భూమి కంపించడంతో పసిఫిక్ ద్వీప దేశంగా పేరొందిన టొంగా వణికిపోయింది. ఈ భూకంపానికి కేంద్రబిందువు టొంగా ప్రధాన ద్వీపమైన టోంగటాపుకి దక్షిణాన సుమారు 100 కిలోమీటర్ల దూరంలో ఉన్నట్లు యుఎస్ జియోలాజికల్ సర్వే ప్రకటించింది. ఇది నిద్రలో ఉన్న ప్రజలను లేచేంతటి తీవ్రత కలిగించిన భూకంపమని స్పష్టమవుతోంది. దీనితో పాటు, పసిఫిక్ సునామీ హెచ్చరిక కేంద్రం ప్రమాదకర అలలు వచ్చే అవకాశం ఉందని హెచ్చరిక జారీ చేసింది. భూకంప కేంద్రానికి 300 కిలోమీటర్ల పరిధిలో ఉన్న తీర ప్రాంతాలకు సునామీ అలలు తాకే ప్రమాదం ఉన్నట్లు తెలిపింది. అయితే ఇప్పటి వరకు ఎటువంటి ఆస్తి నష్టం లేదా ప్రాణనష్టం జరిగినట్లు అధికారికంగా సమాచారం అందలేదు.

## పంచాంగ శ్రవణం..



**జమ్మికుంట, మార్చి 30( మన వార్త ప్రతినిధి):** శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉగాది పండగ పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆలయ అర్చకులు పంచాంగ శ్రవణం వినిపించారు. పలు రాశులు ,ఆదాయ వ్యయాలు వంటివి జన్మనామం, పేరు గల రాశుల వారికి ఈ సంవత్సరం ఎలా ఉండునో భక్తులకు వివరించారు. అదేవిధంగా పట్టణంలోని పలు దేవాలయాలలో ఆయా ప్రధాన అర్చకులు పంచాంగ శ్రవణం ప్రజలకు వివరించారు.

## రాజన్న ఆలయ అర్చక స్వాములకు రాష్ట్ర ప్రభుత్వం చే ఉగాది పురస్కారాలు



**వేములవాడ , మార్చి 30 ( మన వార్త ప్రతినిధి నందు రావు ):**
విశ్వా వసు నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రం లోని పలు ఆలయాల అర్చక స్వాములకు పండిత సన్మానం చేసి ఉగాది పురస్కారాలు అందజేశారు. ఈ నేపథ్యంలో రాజన్న ఆలయంలో ఉప ప్రధాన అర్చక కటుకురి వెంకన్న మరియు వేద పారాయణ దారు జగన్మోహన్ ఉపాధ్యాయ లకు దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ శ్రీమతి శైలజ రామయ్యర్ ఐఏఎస్ మరియు దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్ శాలువతో సత్కరించి సన్మానించారు.

## వట్టెంల గ్రామంలో సీసీ రోడ్డు రహదారికి భూమి పూజ



**వేములవాడ , మార్చి 30 ( మన వార్త ప్రతినిధి నందు రావు ):**
వేములవాడ రూరల్ మండలం వట్టెంల గ్రామంలో కేంద్ర హోంశాఖ సహాయ మాత్యులు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ మంజూరు చేసిన సుమారు 5 లక్షల ( ఎంజైరేగ్స్ ) నిధులకు వట్టెంల గ్రామంలో సీసీ రోడ్డు రహదారికి భూమి పూజ చేయడం జరిగింది. ఈ యొక్క నిధుల మంజూరు కి కృషిచేసిన వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చెన్నమనేని వికాస్ బిజెపి రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ కి సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నందగిరి రాహుల్ గౌడ్, మంద రాజేందర్, బూత్ అధ్యక్షులు ముష్కం సంజీవ్, సింగారవేణి హరీష్, బాసరవేణి రమేష్, ఎగుర్ల చెంద్రశేఖర్, పులి అంజి, వంశీ,వికాస్,తదితరులు పాల్గొన్నారు.

## గోవిందరాజుల స్వామి వారి సేవలో ప్రభుత్వ విప్



**వేములవాడ , మార్చి 30 ( మన వార్త ప్రతినిధి నందు రావు ):**
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని చందుర్తి మండలం సనుగుల గ్రామంలోని గోవిందరాజుల స్వామివారిని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## జర్నలిస్టులకు అండగా ఉంటా ఎమ్మెల్యే పాయం



**బూర్గంపాడు/మనవార్త** :ప్రెస్ క్లబ్ ఆఫ్ మన బూర్గంపాడు వెల్ఫేర్ సొసైటీ 44 మంది సభ్యులతో కూడిన క్లబ్ నందు అధ్యక్షుడు డొంకన చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఉగాది సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తున్న జర్నలిస్ట్ మిత్రుల కష్టం వెల కట్టలేనిదని వ్యాఖ్యానించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రధాన పాత్ర పోషించింది జర్నలిస్టులేనని గుర్తుచేశారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడితే జర్నలిస్టులకు సకల సౌకర్యాలు కల్పిస్తామన్న గత ప్రభుత్వం మేనిఫెస్టోకే పరిమితం చేసి 10 సంవత్సరాలు పాలించినప్పటికీ జర్నలిస్టులకు ఎటువంటి సదుపాయాలు చేయలేదని జర్నలిస్టుల కష్టాన్ని ఆ ప్రభుత్వం దోచుకుందని అన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి జర్నలిస్ట్ కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని జర్నలిస్ట్ మిత్రులకు ఇళ్ల పట్టాలి ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని నూతన సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా తీపి కబురు అందించారు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు. అక్రిడేషన్లతో సంబంధం లేకుండా అక్రిడేషన్ ఉన్నవారి లిస్టు,అక్రిడేషన్ లేని వారి లిస్టు తయారుచేసి నివేదిక ఇవ్వాలని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చంద్రశేఖర్ కు ఆదేశించారు. అనంతరం జర్నలిస్టు మిత్రులకు ప్రమాద బీమా పత్రాలను అందజేసి, కుటుంబాలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అధికారం ముఖ్యం కాదు అభివృద్దె శాశ్వితం అంటూ ఇటీవలే బూర్గంపాడు రైతుల వరి పొలాలు ఎండిపోతున్నా తరుణంలో దాదాపు 4వందల ఎకరాల ఆయకట్టు సాగు భూమికి సీతారామ ప్రాజెక్ట్ నీళ్లు విడుదల చేసినా ఘనత తమకే దక్కుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదికాలం పూర్తి చేసుకున్నప్పటికీ మునుపెన్నడూ లేని విధంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసినట్లు విలేకరుల వేదికగా తెలిపారు. జర్నలిస్ట్ మిత్రులు కుటుంబ సమేతంగా విచ్చేసిన ప్రతి ఒక్కరికి ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేతలు జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ అధ్యక్షున్ని సన్మానించిన రాజన్న చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు



**వేములవాడ మార్చి 30 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
వేములవాడ: టి యు డబ్ల్యూ జే హెచ్ 143 వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రఫిక్ ని రాజన్న చారిటబుల్ ట్రస్ట్ ఉపాధ్యక్షుడు చేకుర్తి నవీన్, ప్రధాన కార్యదర్శి దెబ్బటి ప్రవీణ్ శాలువాతో ఘనంగా సన్మానించారు అనంతరం శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు ట్రస్ట్ కు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తానని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రఫిక్ తెలిపారు.

### ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని రాజన్న చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

# ఉగాది పచ్చడి పులిహోర వితరణ కార్యక్రమం



**వేములవాడ మార్చి 30 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
వేములవాడ: ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని నూతనంగా ఏర్పడిన రాజన్న చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు, పేదలకు ఉగాది పచ్చడిని, పులిహోర వితరణ కార్యక్రమం చేపట్టారు దాదాపు 200 మంది భక్తులకు రాజన్నప్రసాదము, ఉగాది పచ్చడిని పంపిణీ చేశామని మునుముందు ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడతామని సేవే పరమావధిగా రాజన్న చారిటబుల్ ట్రస్ట్ పనిచేస్తుందని ట్రస్టు సభ్యులు తెలిపారు రాజన్న చారిటబుల్ ట్రస్ట్ కు దాతలు సహాయ సహకారాలు అందించాలని తద్వారా ట్రస్టు ద్వారా ఎక్కువ సేవలు కొనసాగించడానికి అవకాశం ఉంటుందని ట్రస్టు సభ్యులు తెలిపారు ఈ కార్యక్రమంలో రాజన్న చారి టబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు జయారపు శ్రీధర్, ఉపాధ్యక్షుడు చేకూర్తి నవీన్, కోశాధికారి పిట్టల దేవరాజ్, ప్రధాన కార్యదర్శి దెబ్బటీ ప్రవీణ్, సహాయ ప్రధాన కార్యదర్శి ఉడుతల బాలకృష్ణ, ముఖ్య సలహాదారుడు ఏ న్నారము రమేష్, సోషల్ మీడియా కన్వీనర్ సోమినేని మల్లేశం, గ్రామ సీమ ఎడిటర్ దూస ఏక్నాథ్, పి ఎస్ ఎస్ ఎం సీనియర్ మాస్టర్ జక్కని భూపతి తదితరులు పాల్గొన్నారు.

### ఉగాది కవి సమ్మేళన పురస్కర ప్రశాంసా పత్రం కరీంనగర్ ఆర్డీవో మహేశ్వర్

# చేతుల మీదిగా అందుకున్న వికలాంగుడు ఓదెల నరేష్




**–2011 నుండి అనేక కవితలు రాస్తూ ఈ రోజు కవి సమ్మేళన ప్రశాంసా పత్రం అందుకున్న ఓదెల నరేష్..**
**వేములవాడ మార్చి 30 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గర్శకుర్తి గ్రామానికి చెందిన ఒక మధ్యతరగతి కుటుంబనికి చెందిన వికలాంగుడు ఓదెల నరేష్ 2011 నుండి అనేక రకాల కవిత్వాలు రాస్తూ తన కవిత్వాలను గుర్తించి తనకు శనివారం రోజున కరీంనగర్ లో లయన్స్ ఇంటర్నేషనల్ సమైక్య సాహితి, గౌతమి సహకారంతో ఈరోజు కవి సమ్మేళన పురస్కార పత్రం అందుకున్న ఓదెల నరేష్ ఇప్పటికీ చాలా అవార్డు కూడా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఆర్డిఓ మహేశ్వర్ రీజియన్ చైర్మన్ లయన్ గాలిపెల్లి వెంకట్ అధ్యక్షులు మాడి శెట్టి గోపాల్, ప్రధాన కార్యదర్శి కె ఎస్ అనంతచార్య, ప్రొఫెసర్ డాక్టర్ అదువాల సుజాత,చిందం సునీత కవులు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ బిజెపి పార్టీలో పంచాంగ శ్రవణం మహిళా మణులకు ఉగాది పురస్కారాలు




**–పట్టణ బిజెపి అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ కు చిరు సత్కారం...**
**వేములవాడ మార్చి 30 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**
ఆదివారం రోజున బిజెపి పార్టీ ఆఫీసులో ప్రతాప రామకృష్ణ ఆధ్వర్యంలో పంచాంగం శ్రవణం మరియు ఉగాది పురస్కారాలు మహిళా మణులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రాపేల్లి శ్రీధర్ ను ఘనంగా సత్కరించడం జరిగింది. మరియు పార్టీ సీనియర్ నాయకులను కార్యకర్తలను సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు డాక్టర్ రాపల్లి శ్రీధర్ వేములవాడ పట్టణ ప్రజలకు శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తూ తీపి చేదు ల కలయిక షడ్రుచుల గుర్తుగా ఉగాది వేడుకలు జరుపుకోవడం జరిగిందని తెలియజేశారు ప్రతాప రామకృష్ణ శుభాకాంక్షలు ఉగాది ప్రకృతి లో మార్పుతో కూడుకున్న నూతన సంవత్సరం వేములవాడ ప్రజల జీవితాలలో వెలుగులు నింపాలని అందరూ సుభిక్షంగా ఉండాలని పంటలు వర్షాలు సమృద్ధిగా కురవాలని కోరుకున్నారు. అనంతరం నరేంద్రమోదీ మన్ కి బాత్ కార్యక్రమం లోపార్టీ కార్యకర్తలు నాయకులు అందరూ పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో రేగుల మల్లికార్జున్ రాజకుమార్ ,, శ్రీకాంత్,, సంటి మహేష్,,హన్మండ్లు ,, గుడిసె మనోజ్,, బోనాల శివ,, శేఖర్ బండ మల్లేశం ,, వైభవ్ బాలరాజు డాక్టర్ రవీందర్ ,,ఆర్ఎంపి వెంకన్న మల్లేశం యాదవ్,, ఖడ్గం శ్రీనివాస్ అన్న0 నరసయ్య, చిక్కుడు మల్లేశం, లక్ష్మీరాజా0,మరియు కార్యకర్తలు నాయకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉగాది పండుగ సందర్భంగా రెండవ రోజు పేదలకు దోవతులు పంపిణీ




**–పేదలకు అన్నదానంతో పాటు వాటర్ బాటిల్స్ పంపిణీ,**
**వేములవాడ , మార్చి 30 ( మన వార్త ప్రతినిధి నందు రావు ):**
మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1437 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఆదివారం రోజున లక్ష్మీ గణపతి కాంప్లెక్స్ రాజన్న భీమేశ్వర ఆలయం వద్ద రెండవ రోజు కూడా పేద పురుషులకు దోవతులు శల్లాల పంపిణీ అనంతరం పేదలకు అన్నార్తులకు అన్నదాన కార్యక్రమంతో పాటు వాటర్ బాటిల్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, (నేటి అన్నదాతలుగా) బాశెట్టి అనిత వినయ్ కుమార్ దంపతులు మరియూ కుటుంబ సభ్యులు (శాశ్వత దాతలుగా) జువ్వాడి స్నేహాలత వెంకటేశ్వర రావు దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాల చందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్ చంద్ర దంపతులు, శిరీష సాయిచంద్ర దంపతులు, శర్వాణి రవిచంద్ర దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయికృష్ణ ఉన్నారని పేదలకు అన్నదాన కార్యక్రమానికి సహకారం అందించాలను కునే దాతలు ట్రస్టు సభ్యులను సంప్రదించా లని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు. నేటి అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు డాక్టర్. బెజ్జంకి రవీందర్, వొడ్యాల వేణు, నాగుల చంద్రశేఖర్, పాత సంతోష్, నక్క వేణు, పసుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఈద్ ఉల్ ఫితర్ వేడుకలను, ముస్లింలందరూ ఆనందంగా జరుపుకోవాలి



**–కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు..**
**–ముస్లింలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు...**
**వేములవాడ, మార్చ్ 30 ( మన వార్త ప్రతినిధి జాల సురేష్ రెడ్డి ):**
ఈద్ ఉల్ ఫితర్ వేడుకలను ముస్లింలందరూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని, తద్వారా అల్లా దీవెనలను అందరూ అందుకోవాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ఆకాంక్షించారు. సోమవారం రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు, సోదరీమణులు, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులకు రాజేందర్ రావు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ నెల రోజుల కఠిన ఉపవాస దీక్షల అనంతరం జరుపుకునే రంజాన్ పండుగను ముస్లింలు తమ కుటుంబ సభ్యులు, బంధు మిత్రులందరితో ఇంటిల్లిపాది సంతోషంగా జరుపుకోవాలని కోరారు. మైనార్టీలు రాబోయే రోజుల్లో మరింత ఉన్నత లక్ష్యాలను సాధించేలా అన్నిరంగాల్లో ముందుకెళ్లాలని సూచించారు. ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్ ఉద్భవించిన రంజాన్ మాసంలో ముస్లింలు అనుసరించే కఠోర ఉపవాస దీక్షలు, క్రమశిక్షణతో నిర్వహించే ప్రార్థనలు, జకాత్, ఫిత్రా పేరుతో పేదలకు చేసే దాన ధర్మాలు మానవాళికి ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు. గంగా జమునా తెహజీబ్ కు తెలంగాణ ప్రతీక అని, ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత ప్రాధాన్యమిస్తున్నా రని పేర్కొన్నారు. ఇందులో భాగంగానే కాంగ్రెస్ ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి నిరంతరం పాటుపడుతున్నదని గుర్తు చేశారు. సర్కారు మైనార్టీల ఆర్థికాభ్యు న్నతికి ప్రత్యేకంగా కృషి చేస్తోందని, పెద్ద ఎత్తున సంక్షేమ ఫలాలు అందేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. మైనారిటీల అభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాలు, ప్రగతి కార్యాచరణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని, వారి అభివృద్ధి, సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వ నిరంతర పాటుపడుతున్నదని రాజేందర్ రావు పేర్కొన్నారు. తెలంగాణలో అమలవుతున్న ముస్లిం మైనారిటీ అభివృద్ధి మోడల్‌ను దేశవ్యాప్తంగా ఆకర్షిస్తున్నదని వివరించారు. తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలంతా కలిసిమెలిసి సుఖ సంతోషాలతో జీవించేలా అల్లా ఆశీర్వాదాలుండాలని వెలిచాల రాజేందర్ రావు ప్రార్థించారు.

# వేములవాడ రాజన్న ఆలయంలో పంచాంగ శ్రవణం..



**వేములవాడ , మార్చి 30 ( మన వార్త ప్రతినిధి నందు రావు ):** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకులు చంద్రగిరి శరత్ శర్మ ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం, ముఖ్యఅతిథిగా హాజరైన వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఈ సంవత్సరం జరగబోయే తిథి వార నక్షత్ర, రాశి ఫలాలను వివరించిన అర్చకులు.

## అగ్రహారం ఆంజనేయ స్వామివారి ఆలయంలో పంచాంగ శ్రవణం



**వేములవాడ మార్చి 30 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)** ఆదివారం రోజున అగ్రహారం శ్రీ హనుమాన్ దేవాలయంలో ఉగాది పండుగ సందర్భంగా ఆలయంలో సాయంత్రం 6:00గంటలకు పంచాంగ శ్రవణం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఆలయ పూజారులు చక్రవర్తులు లక్ష్మణ చార్యులు, రాచకొండ అనంత చార్యులు చెన్నోజ్వల లక్ష్మీరాజం శర్మ,చక్రవర్తులు శ్రీధర చార్యులు దేవాలయ సిబ్బంది ఆలయ కార్యనిర్వహణాధికారి నాగరపు శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

## మొలంగూర్ లో ఘనంగా పోచమ్మ బోనాలు



**శంకరపట్నం:మార్చి30(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో ఆదివారం ఎస్సీ కాలనీవాసులు చాలా నిష్టతో భక్తిశ్రద్ధలతో పోచమ్మ బోనాలను అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటి నుండి మహిళలు బోనాలు ఎత్తుకొని డప్పు చప్పుళ్ళు,డీజే పాటలతో శివసత్తుల పూనకాల మధ్య గ్రామంలోని పోచమ్మ తల్లి ఆలయానికి తరలివెల్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఉగాది పర్వదినం సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాలలో పోచమ్మ తల్లి దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

# ఇసుక ట్రాక్టర్ పట్టివేత..



**-ఎస్సై కదిరే శ్రీకాంత్ గౌడ్..**

**ఇల్లంతకుంట మార్చి 30 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)** ఇల్లంతకుంట మండలంలోని తాళ్లపల్లి గ్రామ సమీపంలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ను పట్టుకున్నట్లు ఎస్సై శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. వివరాలలోకి వెళితే గాలిపల్లి బిక్క వాగు నుండి రాత్రిపూట ఎలాంటి అనుమతి లేకుండా ఇసుక ట్రాక్టర్లు నడుస్తున్నాయని సమాచారంతో తహాశీల్దార్ సిబ్బంది గస్తీ తిరుగుతుండగా ఆదివారం రోజున అర్ధరాత్రి 1గంటల సమయంలో కేశన్నపల్లి గ్రామానికి చెందిన వడిజే అఖిల్ అనే వ్యక్తి ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తు తాళ్లపల్లి గ్రామం వద్దకు చేరుకునే సరికి ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ను పట్టుకొని పోలీస్ స్టేషన్ కి తీసుకువచ్చి ఫిర్యాదు ఇవ్వగా నిందితునిపై ఎస్సై శ్రీకాంత్ గౌడ్ కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపించినట్లు తెలిపారు. మండలంలో అక్రమంగా ఇసుక ఎలాంటి అనుమతులు లేకుండా తరలించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

## భావనంద పూర్ లో వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఎస్ఐ దామోదర్



**గజ్వేల్ మార్చు30(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్ధిపేట జిల్లా మర్కుక్ మండలం భవనందాపూర్ గ్రామానికి చెందిన ఉన్నత విద్యావంతుడు యువకుడు రమేష్ తన గ్రామస్తుల కోసం స్వచ్ఛమైన త్రాగునీటిని అందించేందుకు ముందుకు వచ్చాడు .గ్రామంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి ప్రతి ఇంటికి ప్రతిరోజు 20 లీటర్ల నీటిని అందించాలని నిర్ణయించుకున్నాడు .దీనికోసం ప్రత్యేకంగా ఇంటికొక కార్డును పంపిణీ చేశారు. ఉగాది పర్వదినం పురస్కరించుకొని ఆదివారం మర్కుక్ ఎస్సై దామోదర్ చేతుల మీదుగా రమేష్ ఏర్పాటుచేసిన వాటర్ ప్లాంట్ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ దామోదర్ మాట్లాడుతూ రమేష్ లాంటి యువకుడు చేస్తున్న సేవలు ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని కన్న ఊరు కోసం రమేష్ చేస్తున్న కార్యక్రమాలు నిజంగా ఆలోచింపజేస్తున్నాయని గ్రామస్తులు అందరూ రమేష్ కు సహకారం అందిస్తున్నందుకు నిజంగా మీ గ్రామం మండలంలోనే ఆదర్శనీయంగా ఉంటుందని ఇలాంటి యువకులు ఉండడం మండలానికి కూడా ఆదర్శమని అన్నారు .ఈ కార్యక్రమంలో చింతకాయల లక్ష్మణ్ చింతకాయల రవి ఉప్పరి కరుణాకర్ చింతకాయల కరుణాకర్, రమేష్, ముత్యాలు, నరికే కరుణాకర్, పోకల స్వామి, మహిళలు మరియు యువకులు పెద్ద ఎత్తున గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ కే బ్రదర్స్ దాతృత్వం

**ములుగు మార్చి 30 మనవార్త**

పవిత్ర రంజాన్ పండుగను భక్తి శ్రద్ధలతో ఆనందోత్సవాల మధ్య కుటుంబ సమేతంగా కలిసి సంతోషంగా జరుపుకోవాలని ఎస్ కే బ్రదర్స్ అజీజ్ పాషా, అష్రఫ్ పాషా అన్నారు. ఆదివారం నిరుపేద ముస్లిం కుటుంబాలకు బియ్యం, నిత్యావసర సరుకులు, రంజాన్ సామాగ్రిని అందజేసిన ఎస్ కే బ్రదర్స్ దాతృత్వాన్ని చాటుకున్నారు. రంజాన్ పండుగ రోజున పేదలు ఇబ్బందులు పడకూడదనే సదుద్దేశంతో వారి తండ్రి జ్ఞాపకార్థంగా ఎస్కే బ్రదర్స్ ఆధ్వర్యంలో ముస్లిం కుటుంబాలకు రంజాన్ సామాగ్రిని అందించి సహృదయాన్ని చాటుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇరుగు పొరుగును గౌరవించుకోవడంలోనే సమాజ శాంతి దాగుందని, శాంతియుతంగా ఉంటూ సోదర భావంతో అందరు సామనత్వంతో మెలగాలని అన్నారు. పండుగలు అందరికీ సమానమేనని భావంతో పేదలకు తమ వంతు సాయంగా అందిస్తున్నామని అజీజ్ పాషా,అష్రఫ్ పాషా అన్నారు. ఈ కార్యక్రమంలో మామిడిపెల్లి రమేష్,నూనె జగన్, సాద శ్రీనివాస్, బన్ని, తదితరులు ఉన్నారు.

## శంకరపట్నం మండలంలో ఘనంగా ఉగాది పంచాంగ శ్రావణం



**శంకరపట్నం:మార్చి 30(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండలంలోని అన్ని గ్రామాలలో ఉగాది పర్వదినం సందర్భంగా పంచాంగ శ్రావణం ఘనంగా నిర్వహించారు. విశ్వావసునామ సంవత్సర ఉగాది సందర్భంగా మొలంగూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన పంచాంగ శ్రవణ కార్యక్రమంలో పూజారులు చిమిరాల రాఘవచారి,బంగిమఠం శివప్రసాద్ గోల్యాల గంగాధర్ లు పంచాంగం చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య భవనంలో ఘనంగా పంచాంగ శ్రవణం




**గజ్వేల్ మార్చు 30(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలోని ఆర్యవైశ్య భవనంలో ఆదివారం ఉగాది పండుగ పురస్కరించుకొని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నందబాల శర్మ నేతృత్వంలో పంచాంగ శ్రవణం నిర్వహించారు, ఈ సందర్భంగా నిర్మాణంలో ఉన్న శ్రీ కమలం వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం వద్ద భారీ కాషాయ జెండాను ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ అందరికీ శ్రీ విశ్వావసు నామ ఉగాది సంవత్సర శుభాకాంక్షలు తెలిపి రాబోయే నూతన సంవత్సరంలో అందరూ బాగుండాలని కోరుకుంటూ పంచాంగ శ్రవణ కార్యక్రమం విజయవంతం చేయడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఆర్యవైశ్య నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద ముస్లింలకు నిత్యవసర సరుకుల పంపిణీ...




**గంభీరావుపేట మార్చి 30 మన వార్త ప్రతినిధి** గంభీరావుపేట మండల కేంద్రంలో ,ఆదివారం సిద్దిపేట ఫౌండేషన్ వారు పేద ముస్లిం ప్రజలకు 100 నిత్యవసర కిట్లను ,పంపిణి చేయడం జరిగింది . ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హమీద్ మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుండి సిద్దిపేట ఫౌండేషన్ వారు పేద ముస్లిం ప్రజలకు కిట్ల పంపిణీ చేస్తున్నారని మరియు కిట్ల వలన పేద ముస్లిం ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని పవిత్ర రంజాన్ ,మాసంలో పేదల మొఖంలో సంతోషం చూడాలని లక్షయం తో ఇలా పేద కుటుంబాలకు ఆదుకుంటే ఎంతో పుణ్యం దొరుకుతదని తెలిపారు. అనంతరం గంభీరావుపేట ముస్లిం ప్రజల తరుపున సిద్దిపేట ఫౌండేషన్ చైర్మన్ సాదత్ ,నజీర్ కి, ప్రత్యేక ధన్యవాదాలు, తెలిపారు. ఈ సందర్భంగా జామే మస్జీద్ ముస్లిం కమిటీ అధ్యక్షుడు మహబూబ్ అలీ, మాట్లాడుతూ పవిత్ర రంజాన్మాసంలో పేద ప్రజలు నిత్య అవసర సరుకులు కొనలేని పరిస్థితుల్లో ఉంటే వారికీ రంజాన్ పండగ సమయంలో నిత్య అవసర సరుకుల సమస్యలు ఉండ కూడదని ఉద్దేశం తో సిద్ధిపేట వారు గంభీరావుపేట మండల కేంద్ర పేద ముస్లిం ప్రజలకు తమ కిట్ల ద్వారా ప్రతి సంవత్సరం పంపిణి చెయడం ఎంతో పుణ్య కార్యక్రమం అని సంతోష వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా మాజీ అధ్యక్షుడు సయ్యద్ ఆసిఫ్ అలీ సాదత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ నందు ఆర్మీ అకాడమీలో శిక్షణ పొందిన యువతకు ఆర్మీలో కొలువులు



**కల్వకుర్తి.మార్చి 30. మన వార్త ప్రతినిధి**

**-సుమారు700 కానిస్టేబుల్స్150 మంది జీడి కానిస్టేబుల్. 65 మంది ఎస్ఐలు. 25 మంది ఆర్మీలుగా నియామకాలు...**

ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఇంటికి నందు అకాడమీలో ఆర్మీనియామకపత్రాలు. ఉద్యోగులు పొందిన యువత ఈరోజు రావడం జరిగింది. ఈ సందర్భంగా మిషన్ భగీరథ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ యువత పెడదారిన పడుతూ అనేక వ్యసనాలకు అలవాటు పడుతుందని అలాంటి యువత నందుఆర్మీ అకాడమీ%ఈ% ఉప్పల చారిటబుల్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ ద్వారా ఉద్యోగం పొందిన నిరుపేద యువకులను ఆదర్శంగా తీసుకోవాలని గత సంవత్సరం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ నందు ఆర్మీ అకాడమీ ఉచిత శిక్షణ శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని ఇందులో శిక్షణ పొందిన సుమారు 700 మంది కానిస్టేబుల్ లకు. 65 మంది ఎస్సైలుగా 25 మంది ఆర్మీ లో150 మంది జే.డి. కానిస్టేబుల్ గా ఉద్యోగాలను పొందడం జరిగిందని భారత మాత ముద్దుబిడ్డలుగా ఉగాది పండుగ రోజున ఐదు మంది యువకులు ఒక పేదింటి మారుమూల గ్రామాల్లో జీవిస్తున్న యువత దేశానికి సేవ చేయడానికి ఆర్మీలో ఉద్యోగాలు పొందారని కన్న తల్లిదండ్రులకు భారత దేశానికి సేవ చేయడం ఎంతో అదృష్టమని దేశానికి మంచి పేరు తేవాలని అన్నారు. ఆర్మీలో ఉద్యోగాలు పొందిన యువత ను చూసి నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని మంచి జీవితాలను యువత నాశనం చేసుకుంటుందని చెడ వ్యసనాలకు బానిసై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఈరోజు యువతకు ఒక మార్గదర్శకంగా ఆర్మీలో ఉద్యోగాలు యువత నిలుస్తుందని తిండి లేని కూలీనాలి పనిచేసుకుంటున్న కుటుంబాలలో పుట్టి కష్టాన్ని పేదరికం అనుభవించి తనని జన్మనిచ్చిన తల్లిదండ్రులకు దేశానికి మంచి పేరు తేవాలని ఉప్పల వెంకటేష్ కృతజ్ఞతలు తెలియజేశారు .

# రంజాన్ పండుగకు ముస్తాబైన వెల్జాల్ ఈద్గా



**తలకొండపల్లి.మార్చి 30. మన వార్త ప్రతినిధి**

**-వెల్జాల్ మాజీ ఉప సర్పంచ్ అజీజ్..**

రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం లోని వెల్జాల్ గ్రామంలోని ఈద్గాను పవిత్ర రంజాన్ పర్వదినం పురస్కరించుకొని సోమవారం వెల్జాల్ గ్రామంలో ఈద్గా వద్ద జరిగే వేడుకలకు సంబంధించి జరుగుతున్న ఏర్పాట్లను వెల్జాల్ మాజీ ఉప సర్పంచ్ ఎంఏ. అజీజ్ గ్రామపంచాయతీ సెక్రటరీ ఎం .శరత్ , గ్రామ ముస్లిం యువకులతో కలిసి పరిశీలించారు. .ముఖ్యంగా వేసవి నేపథ్యంలో త్రాగునీరు, షామియానాలు, టెంట్లు వేసి,వేడుకల్లో పాల్గొనే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జామి మస్జిద్ కమిటీ అధ్యక్షులు ఎం.డి. సయిద్,ఎం.డి. యూసుఫ్, ఖవి జానీ ఇబ్రహీం, తదితరులు ఉన్నారు.

# రామాలయంలో పంచాంగం...



**గంభీరావుపేట మార్చి 30 మన వార్త ప్రతినిధి**
మండల కేంద్రంలోని రామాలయంలో ఈరోజు ఆలయ చైర్మన్ నరసయ్య గౌడ్, ఆధ్వర్యంలో నూతన పంచాంగం నిర్వహించారు. ఊరు పురోహితుడు రాజు పంతులు, విశ్వ వాసు నామ సంవత్సర ఉగాది, శుభాకాంక్షలు తెలుపు, ప్రజలందరూ బాగుండాలని, రాశి ఫలాలు వెల్లడించాడు, ఈ సంవత్సరం వర్షాలు ఏ విధంగా పడతాయని, కార్తుల పరంగా వివరించడం జరిగింది, ఏప్రిల్ ఆరో తారీకు శ్రీరామనవమి జరుపుతామని చెప్పారు, ఇట్టి కార్యక్రమంలో మండల కు సంబంధించిన రైతులు వివిధ రాజకీయ పార్టీ నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## సియా ఫౌండేషన్ తరపున నిరుపేద ముస్లిం మైనారిటీలకు నిత్యవసర సరుకుల పంపిణీ



**కల్వకుర్తి. మార్చ్ 30 మన వార్త ప్రతినిధి**
కల్వకుర్తి పట్టణంలోని18వ వార్డ్ మాజీ కౌన్సిలర్ మక్బూల్. ఇంటిదగ్గర సియా ఫౌండేషన్ తరపున కల్వకుర్తి పట్టణంలోని నిరుపేద ముస్లిం మైనార్టీ లకు పవిత్రమైన రంజాన్ పండుగపురస్కరించుకొని నిత్యసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ముఖ్యఅతిథిగా షానవాస్ ఖాన్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రంజాన్ పండగ ముస్లిం మైనార్టీలకు అతి పెద్ద పండుగ అని సియా ఫౌండేషన్ చైర్మన్. 18 వ వార్డ్ మాజీ కౌన్సిలర్ మక్బూల్ నిరుపేద ముస్లింలకు రంజాన్ తోఫా తో పాటు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం చాలా గొప్ప విషయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అయుబ్ ఖాన్. నిరంజన్ పాషా. మహమూద్. మిల్క్ సెంటర్ ఎజాస్. ఇంతియాజ్ ఖాన్. జుబేర్ ఖాన్. తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి పంపిణీ




**గజ్వేల్ మార్చు 30(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ అంగడిపేట హనుమాన్ దేవాలయం వద్ద ఆదివారం ఉగాది పండుగ సందర్భంగా ఇంటర్నేషనల్ వైస్సో ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి పులిహోర పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఆర్యవైశ్య ఇంటర్నేషనల్ వయసు ప్రిపరేషన్ రాష్ట్ర నాయకులు నంగునూరు సత్యనారాయణ తోట బిక్షపతి మాట్లాడుతూ అందరికీ ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు, ఐ వి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్త ఆదేశానుసారం ఉగాది పండుగ సందర్భంగా పులిహోర? పచ్చడి పంపిణీ చేయడం జరిగిందని ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో సిద్ది బిక్షపతి, గోలి సంతోష్,నేతి శ్రీనివాస్,కైలాస ప్రభాకర్, ఆదిమూలం నారాయణ, దొంతుల సత్యనారాయణ,జగ్గయ్యగారి శేఖర్,గాలయ్య, గౌరీ శంకర్, జగ్గయ్యగారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవాసవి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఉగాది వేడుకలు




**తెలంగాణస్టేట్ఇంచార్జ్, భాస్కర్ చారి,మార్చి30, మనవార్త.**
నాచారం శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహంకాళీ దేవాలయంలో ఉగాది పర్వదిన వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు వేదపండితులు వేదాంతం నరసింహ మూర్తి నేతృత్వంలో అర్చకులు పత్యేక పూజలు చేశారు. ఉగాది పర్వదినం సందర్భంగా దేవాలయ మండపంలో విశ్వావసునామ సంవత్సరం పంచాంగ పూజ నిర్వహించి భక్తులకు ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. అనంతరం ప్రధాన అర్చకుడు పంచాంగం చదివి వినిపించి భక్తులకు నూతన పంచాంగాలను అందించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మెన్ కృష్ణారెడ్డి,శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షుడు శింగిరికొండ నరసింహ,అధ్యక్షుడు శ్రీరామ్ సత్యనారాయణ,జనరల్ సెక్రటరీగా బొగ్గారపు రమేష్, కోశాధికారి ఏగిన భాస్కర్, జాయింట్ సెక్రటరీ మహేశ్వర మూర్తి, అడిషనల్ జాయింట్ సెక్రటరీ ఎలిషాల లింగం, ఉపాధ్యక్షుడు పుల్లూరి లక్ష్మణ్,ముఖ్య సలహాదారులు డా.రమేష్, బాలకృష్ణ,బచ్చు మోహన్, దార శ్రీశైలం,సంఘం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## పద్మశాలి సేవా సంఘం నూతన అధ్యక్షులు గా గడ్డం రమేష్



**చందుర్తి మండలం, మార్చి 30.( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
చందుర్తి మండలం కిష్టంపేట గ్రామంలో ఆదివారం పద్మశాలి సేవా సంఘం నూతన అధ్యక్షుడిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు గా గడ్డం రమేష్, ఉపాధ్యక్షులు గా లగిశెట్టి శ్రీనివాస్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా అధ్యక్షులు గడ్డం రమేష్ మాట్లాడుతూ,రాష్ట్రంలో పద్మశాలీలు రాజకీయంగా చైతన్యవంతులు కావాలని అన్నారు.పద్మశాలీలు సంఘటితంగా ఉన్నప్పుడు ఏదైనా సాధించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమం లో నక్క రమేష్, ముత్యపు రాజు, వేముల నర్సయ్య,బొల్లి రఘు, లగిశెట్టి పెద్ద నర్సయ్య, మార్కండేయ, గడ్డం సత్తయ్య, గడ్డం దేవయ్య, మిట్ట పెల్లి కార్తీక్, మిట్ట పెల్లి మహేష్ పాల్గొన్నారు.

# రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో ఉగాది ఉత్సవం...



**ఇల్లంతకుంట మార్చి 30 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):**
రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో ఇల్లంతకుంట మండలంలోని ఆర్యవైశ్య ఫంక్షన్ హాలులో ఉగాది ఉత్సవం నిర్వహించడం జరిగింది. ఈ ఉత్సవంలో ముఖ్యఅతిథిగా శ్రీ నలుమాచు శ్రీనివాస్ వ్యాపారవేత్త మాట్లాడుతూ మన దేశం యొక్క సాంప్రదాయాలు,పండుగలు కాలమానాల ప్రకారం మానవాభివృద్ధి కోసం వైజ్ఞానికత కలుపుకొని సుఖ సంతోషాలతో ముందుకు వెళుతుందని,ఉగాది అంటే యుగానికి ఆరంభం అని,ఈ విశ్వవాసు నామ సంవత్సరం అందరికీ మంచి జరగాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ముఖ్యవక్త గా పాల్గొన్న శ్రీ మొగిలి సంపత్ కరీంనగర్ జిల్లా సేవా ప్రముఖ్ మాట్లాడుతూ ఉగాది అంటే డాక్టర్ కేశవరావు బలిరాం హెడ్గేవారి ఆలోచన,ఆధ్యాత్మికత, కార్య పద్ధతి ద్వారా శాఖలు పేరుతో 1925 సంవత్సరం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ను విజయదశమి రోజున 4 మందితో ప్రారంభం చేసి ఇప్పుడు ప్రపంచమంతా స్వయం సేవకులు ఆధారితతో భారతదేశం ఒక గొప్ప అభివృద్ధి కేంద్రంగా ఉంటూ,విశ్వ గురువుగా విలసిల్లే సమయం ఆరంభమైందని,ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరములకు విజయవంతంగా నడుచుకోవడానికి సంఘ స్వయం సేవకుల కుటుంబాలు మరియు కొంత మహోన్నతుల వ్యక్తుల మరియు మహిమాన్విత మహిళల త్యాగాల వలన వారి సహకారాల వలన సాధ్యమైందని,హిందుత్వం ఇప్పుడు జాగ్రత్తమవుతుందని, నిజానిజాలు, చరిత్రలో జరిగిన వైజ్ఞానిక ప్రదర్శనలు మన భారతదేశంలోనే మొట్టమొదటివని ఇప్పుడు ప్రపంచమంతా తెలుస్తుందన్నారు.పంచ పరివర్తన అనే ఐదు సూత్రాలతో సమాజంలో మంచి ప్రవర్తనతో కుటుంబ ప్రబోధన్, స్వదేశీ స్వఆధారిత వస్తువులతో,పర్యావరణహితంతో, పౌర విధులు,సామాజిక పరివర్తన అందరూ సమానమనే సామాజిక సమరసత్తో సమాజంలో ఉన్న అన్ని వివక్షలను రూపుమాపుతూ ముందుకు వెళుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట ఖండ కార్యవాహ తాటిపల్లి మహేష్,వ్యవస్థా ప్రముఖ్ కాసుపాక కిషన్, సేవ ప్రముఖ్ బొల్లం ధనంజయ్,శారీరక్ ప్రముఖ్ కంకటి శ్రీకాంత్,నార్ల రాంకిషన్,ఈదుల రవీందర్ రెడ్డి మరియు వివిధ గ్రామాల స్వయం సేవకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్



**తలకొండపల్లి.మార్చి 30 మనవార్త ప్రతినిధి –ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్...**
పవిత్ర రంజాన్ సందర్భంగా ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులు సోదర భావాన్ని పెంపోందిస్తాయని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు.. రంజాన్ మసాన్ని పురస్కరించుకొని తలకొండపల్లి మండలంలోని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు ముఖ్య అతిథిగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఉప్పల వెంకటేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ముస్లిం సోదరులు అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించుకొనే గొప్ప పండుగ రంజాన్ పండుగ అని తెలిపారు. ముస్లిం సోదరులు రంజాన్ మాసంలో నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు చేపట్టిన ప్రతీ ఒక్కరి కోరికలు నెరవేరాలని అల్లాను ప్రార్థించారు పాల్గొన్నవారు సర్పంచ్ మాజీ తాజా లలితజోత్తయ్య గారు సింగల్ విండో డైరెక్టర్ శేఖర్ గారు మండల కో ఆప్షన్ ఇమ్రాన్ మార్కెట్ డైరెక్టర్ అజీమ్ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు పాషా గారు అన్వర్ సల్మాన్ ఖలీల్ ముక్తార్ ఇతరులు పాల్గొన్నారు.

## వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా పంచాంగ శ్రవణం



**జమ్మికుంట, మర్చి 30(మనవార్త)**
జమ్మికుంట పట్టణంలో వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో శ్రీ విశ్వా వసు నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో వేద పండితుల ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్యవైశ్య మహిళలు కుటుంబంతో సహా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పండితులకు ఘనంగా సన్మానం చేశారు.వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సేవ కార్యక్రమంలో భాగంగా పేదవారికి వస్త్రాలను అందజేశారు. అదేవిదంగా ప్రసాద వితరణ కార్యక్రమం చేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు స్వామి శెట్టి అఖిలాండం,సెక్రెటరీ నూక సంధ్యారాణి,ట్రెజరరి దోమ కుంట్ల జ్యోతి మరియు వాసవి వనిత క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అనాధ పిల్లల మధ్య ఉగాది వేడుకలు..



**– బట్టలు, పండ్లు పంపిణీ చేసిన సామాజిక కార్యకర్త...**
**హుజురాబాద్:మార్చి 30( మన వార్త ప్రతినిధి):**
హుజురాబాద్ పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త ప్రముఖ వ్యాపారి వర్ధినేని రవీందర్ రావు– లక్ష్మీ దంపతులు ఆదివారం ఉగాది వేడుకలను జమ్మికుంటలోని స్పందన అనాధ శరణాలయంలో ఉగాది వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా రవీందర్ రావు లక్ష్మీ దపతులు సుమారు 30 మంది అనాధ పిల్లలకు బట్టలు అందజేసి పండ్లు పంపిణీ చేశారు. తెలుగు నూతన సంవత్సరం సందర్భంగా అనాధ పిల్లలకు మధ్య ఉగాది వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తల్లి తండ్రి కుటుంబ సభ్యులను కోల్పోయి ఒంటరిగా జీవిస్తున్న చిన్నారులు వారిని మరచిపోయేందుకు మేమున్నామని భరోసా కనిపించేలా ఉగాది పచ్చడి చేసి వారితో పాటుగా స్వీటు తినిపించి పచ్చడి తాగించి వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఒంటరి పిల్లలకు భరోసా కల్పించేందుకే తాము వారి మధ్య తెలుగు నూతన సంవత్సరాది వేడుకలు జరుపుకోవడం జరిగిందని రవీంద్రరావు లక్ష్మీ దంపతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పందన అనాధ శరణాలయం నిర్వాహకులు, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.